
Linga Bhairavi
భైరవిని ఇంటికి తీసుకురండి
శక్తివంతమైన యంత్ర సేవగా
మీ జీవితాన్ని ఉత్తేజభరితం చేసుకోండి



**లింగభైరవి –**దివ్యమైన స్త్రీ తత్వానికి ఒక పరమోన్నత అభివ్యక్తీకరణ. ఒక సామాన్యమైన రాతిని దేవతగా మార్చడానికి జీవ శక్తిని ఉపయోగించే "ప్రాణ ప్రతిష్ట" అనే ఒక అరుదైన మార్మిక ప్రక్రియ ద్వారా సద్గురుచే ప్రతిష్ఠితమైనది, దేవి. రౌద్ర స్వరూపిణిగా అదే సమయంలో కరుణామూర్తిగా ఉండే దేవి, తన భక్తులను లాలిస్తుంది. వారికి అన్ని అంశాలలోనూ - భౌతిక, లౌకిక, ఇంకా ముఖ్యంగా ఆధ్యాత్మిక శ్రేయస్సుకు ఉపకరిస్తుంది. భైరవి దేవి కటాక్షానికి పాత్రులు అయ్యేందుకు ఉత్తమ మార్గం, ఆమెను అత్యంత భక్తితో ఇంకా సమర్పణ భావంతో కొలవడమే.

దేవిని ఇంటికి తీసుకువచ్చి, తమ నివాస స్థలాలను పవిత్రం చేసుకోవాలనే తపన ఉన్నవారి కోసం, ఒక శక్తివంతమైన "యంత్ర సేవ"ను సద్గురు అందిస్తున్నారు. ఈ యంత్ర సేవ, మీరు దేవీ కటాక్షాన్ని ఒక సజీవ సాన్నిధ్యంగా అనుభూతి చెంది, జీవితకాలమంతా ఆమె సహచర్యాన్ని పొందగలిగేలా చేస్తుంది. భైరవి దేవి అనుగ్రహం మీ ఇంటిని లేదా కార్యాలయాన్ని ఒక ప్రతిష్టిత స్థలంగా మలుచుకునే అవకాశాన్ని ఇస్తుంది.

సద్గురుతో "యంత్ర ఉత్సవం", సద్గురు నుండి ప్రత్యక్షంగా యంత్ర సేవతో పాటు తమ కోసం ప్రత్యేకించి ప్రతిష్ట చేయబడిన యంత్రాన్ని అందుకునే అరుదైన అవకాశాన్ని అందించే ఒక సన్నిహితమైన కార్యక్రమం. భైరవి యంత్ర సేవ ఇంకా అవిఘ్న యంత్ర సేవ అనే రెండు యంత్ర సేవా పద్ధతులను సద్గురు రూపొందించారు.

# భైరవి యంత్ర సేవ

అవివాహితులు లేదా ఒంటరిగా ఉన్నవారు లేదా వివాహిత జంటలు సద్గురు నుండి శక్తివంతమైన భైరవి యంత్ర సేవలో దీక్ష పొందుతారు. వారికీ ఇంకా వారి కుటుంబానికీ శారీరక, మానసిక ఇంకా ఆధ్యాత్మిక శ్రేయస్సు కలుగుతాయి. అలాగే ఆరోగ్యకరమైన, విజయవంతమైన ఇంకా సంపన్నమైన జీవితం సహజంగానే ఫలిస్తుంది.

2500 చదరపు అడుగుల వరకు ఉన్న ఇళ్లలో నివసించే వారికి అనువైనది.

అర్పణ రుసుము: రూ 4,93,000

*యంత్రాన్ని విడిగా కొనుగోలు చేయవలసి ఉంటుంది.

భైరవి యంత్రం 30 కిలోల బరువు, ఇంకా 19" x 15" x 5" ల పరిమాణం ఉంటుంది



"దేవి యంత్రా నన్ను అనేక విధాలుగా ప్రభావితం చేసింది. ఇప్పుడు, దేవి కేవలం ఒక భావనో, తత్త్వమో, ఆలోచనో, లేదా నమ్మకమో కాదు — ఆమె ఒక గొప్ప అనుభూతి. ప్రస్తుతం నా శరీరం, మనసు, భావోద్వేగాలు ఇంకా శక్తులు ఇలా ఉన్నాయంటే, అది దేవి వల్లనే."

ఫోర్డ్ పలయేజ్, ఫిలిప్పీన్స్





# అవిఘ్న యంత్ర సేవ

"అవిఘ్న" అంటే "అడ్డంకులను తొలగించేది". ఒంటరి వ్యక్తులు, వివాహిత జంటలు లేదా వ్యాపార భాగస్వాములు (ఒకే లింగానికి చెందినవారు) సద్గురు నుండి ఈ శక్తివంతమైన అవిఘ్న యంత్ర సేవలోకి దీక్ష పొందుతారు. ఈ సేవ మీరు చేపట్టే చర్యలను దేవి అనుగ్రహంతో నింపుతుంది, తద్వారా మీరు మీ వ్యాపారాన్ని అలాగే వ్యక్తిగత లేదా ఆధ్యాత్మిక జీవితాన్ని దాని పూర్తి సామర్థ్యానికి మెరుగుపరుచుకోవచ్చు.

2500 చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న ఇళ్లలో నివసించే వ్యక్తులకు ఇంకా వ్యాపారానికి అనువైనది. (2500 చదరపు అడుగుల కంటే తక్కువ విస్తీర్ణంలో ఉన్న ఇళ్లలో నివసించే వారు కూడా పొందవచ్చు.)

అర్పణ రుసుము: రూ. 7,39,000

*యంత్రాన్ని విడిగా కొనుగోలు చేయాలి.

అవిఘ్న యంత్రం 150 కిలోల బరువు ఇంకా 36" x 30" x 8" ల పరిమాణం ఉంటుంది.

"కఠినమైన పరిస్థితులలో కూడా విషయాలు అందంగా అమరాయి. దేవి తనతో పాటు, అమూల్యమైన ప్రశాంతత ఇంకా ఆనందాలను తీసుకువచ్చింది. మా ఇంటికి వచ్చే బయటి వ్యక్తులు కూడా ఆమె సాన్నిధ్యాన్ని అనుభూతి చెందకుండా ఉండలేరు."



కల్పనా మనియర్, హెడ్ బిజినెస్ సొల్యూషన్స్ & IT, Edelweiss Capital Ltd, ముంబై

# తరచుగా అడుగే ప్రశ్నలు

## భైరవి యంత్ర సేవ కోసం ఎవరు రిజిస్టర్ చేసుకోవచ్చు?

- అవివాహితులు లేదా ఒంటరిగా ఉన్నవారు, లేదా వివాహిత జంట, భైరవి యంత్ర సేవ కోసం రిజిస్టర్ చేసుకోవచ్చు. వివాహిత జంట, కలిసి యంత్ర ఉత్సవంలో పాల్గొనవచ్చు.
- ఒక వ్యక్తి కార్యక్రమానికి హాజరైన తర్వాత వివాహం చేసుకుంటే, వివాహం జరిగిన 3 నెలల తర్వాత వారి జీవిత భాగస్వామి కూడా రోజువారీ అరచేతి ప్రక్రియను (యంత్ర ఉత్సవంలో నేర్పించబడుతుంది) చేయవచ్చు. మార్గదర్శకత్వం కోసం వారు తప్పనిసరిగా యంత్ర ఉత్సవం బృందాన్ని సంప్రదించాలి.
- వివాహిత జంట విషయంలో, యంత్ర ఉత్సవానికి ఇద్దరూ హాజరు కావాలని సిఫార్సు చేయడమైనది. అయితే, ఒకవేళ అది సాధ్యం కాకపోతే, ఒక వ్యక్తి హాజరు కావచ్చు.
- జీవిత భాగస్వామి కాలం చేసి, కొడుకు లేదా కుమార్తె ఒంటరిగా ఉన్నట్లయితే, అప్పుడు వారు (70 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు) తమ కుమారుడు లేదా కుమార్తెతో యంత్ర ఉత్సవంలో పాల్గొనవచ్చు. అయితే, ఒకవేళ కొడుకు లేదా కుమార్తె సమీప భవిష్యత్తులో వివాహం చేసుకునే అవకాశం ఉన్నట్లయితే, వారు ఒంటరిగా హాజరు కావడం ఉత్తమం, తద్వారా వివాహం తర్వాత వారి జీవిత భాగస్వామి రోజువారీ ప్రక్రియను చేయవచ్చు.
- కేవలం పాల్గొనే ఆ ఇద్దరు మాత్రమే రోజువారీ అరచేతి ప్రక్రియ (యంత్ర ఉత్సవంలో నేర్పించబడుతుంది) ను చేయాలి లేదా యంత్రాన్ని తాకాలి. అయితే, ఇంట్లోని ఇతరులు లేదా అతిథులు దేవి అనుగ్రహాన్ని పొందవచ్చు. వారు దేవికి నైవేద్యాలు సమర్పించవచ్చు, అచల అర్పణం చేయవచ్చు, అలాగే యంత్ర గదిలో ఇతర సాధనలు చేయవచ్చు.

అవిఘ్న యంత్ర సేవ కోసం ఎవరు రిజిస్టర్ చేసుకోవచ్చు?

- అవిఘ్న యంత్ర సేవ కోసం అవివాహితులు లేదా ఒంటరిగా ఉన్నవారు, వివాహిత జంట లేదా ఎవరైనా ఇద్దరు వ్యాపార భాగస్వాములు (ఒకే లింగానికి చెందిన వారు) రిజిస్టర్ చేసుకోవచ్చు, కలిసి యంత్ర ఉత్సవంలో పాల్గొనవచ్చు. వ్యాపార భాగస్వాములు వేర్వేరు లింగాలకు చెందిన వారైతే, వారిలో ఒకరు మాత్రమే హాజరు అయి, ఈ ప్రక్రియను చేయవచ్చు. అయితే, దేవి సాన్నిధ్యం నుండి వ్యాపార భాగస్వాములందరూ ప్రయోజనం పొందుతారు.

- వ్యాపారం విషయంలో, ఒకే లింగానికి చెందిన ఎవరైనా ఇద్దరు భాగస్వాములు యంత్ర సేవలోకి దీక్ష పొందవచ్చు. యంత్ర ఉత్సవంలో భాగస్వాములు ఇద్దరూ హాజరు కావాలి.

- దేవి సాన్నిధ్యం నుండి వ్యాపార భాగస్వాములందరూ ప్రయోజనం పొందుతారు, అయితే యంత్ర సేవలో దీక్ష పొందిన ఆ ఇద్దరు భాగస్వాములు మాత్రమే రోజువారీ అరచేతి ప్రక్రియ (యంత్ర ఉత్సవంలో నేర్పించబడుతుంది) చేయాలి, అలాగే భౌతికంగా యంత్రాన్ని తాకాలి.

- వివాహిత జంట విషయంలో, యంత్ర ఉత్సవానికి ఇద్దరూ హాజరు కావాలని సిఫార్సు చేయడమైనది. అయితే, ఒకవేళ అది సాధ్యం కాకపోతే, ఒక వ్యక్తి హాజరు కావచ్చు.

- జీవిత భాగస్వామి కాలం చేసి (70 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు), కొడుకు లేదా కుమార్తె ఒంటరిగా ఉన్నట్లయితే, అప్పుడు వారు తమ కుమారుడు లేదా కుమార్తెతో యంత్ర ఉత్సవంలో పాల్గొనవచ్చు. అయితే, ఒకవేళ కొడుకు లేదా కుమార్తె సమీప భవిష్యత్తులో వివాహం చేసుకునే అవకాశం ఉన్నట్లయితే, వారు ఒంటరిగా హాజరు కావడం ఉత్తమం, తద్వారా వివాహం తర్వాత వారి జీవిత భాగస్వామి రోజువారీ ప్రక్రియను చేయవచ్చు.

- కేవలం పాల్గొనే ఆ ఇద్దరు మాత్రమే రోజువారీ అరచేతి ప్రక్రియను (యంత్ర ఉత్సవంలో నేర్పించబడుతుంది) చేయాలి, లేదా యంత్రాన్ని తాకాలి. అయితే, ఇతరులు దేవి అనుగ్రహాన్ని పొందవచ్చు. వారు దేవికి నైవేద్యాలు సమర్పించవచ్చు, అచల అర్పణం చేయవచ్చు, అలాగే యంత్ర గదిలో ఇతర సాధనలు చేయవచ్చు.

## యంత్ర స్థలాన్ని ఎలా సృష్టించాలి?

దేవి స్థలం కోసం లేదా యంత్ర స్థలం కోసం ప్రత్యేకంగా ఒక గదిని కేటాయించడం ఉత్తమం.

స్థల పరిమితులు ఉన్నట్లయితే, మీరు మీ లివింగ్ రూమ్ లేదా బెడ్‌రూమ్‌లో దేవి స్థలాన్ని సృష్టించుకోవచ్చు, అయితే దేవి స్థలానికి 10 అడుగుల దూరంలోపు తినడం, తాగడం లేదా నిద్రపోవడం వంటివి చేయకుండా చూసుకోవాలి.

ఇది సాధ్యపడనప్పుడు, యంత్రాన్ని ఒక మందిరంలో అమర్చుకోవచ్చు. రోజువారీ ప్రక్రియ చేస్తున్నప్పుడు, ఇంకా ఇతర సమయాలలో యంత్ర మందిరాన్ని తెరిచి ఉంచాలి. అయితే యంత్రం నుండి పది అడుగుల దూరంలోపు తినడం, తాగడం లేక పడుకోవడం వంటివి చేస్తున్నప్పుడు, మందిరాన్ని మూసి ఉంచాలి. ఈ మందిరాన్ని చెక్కతోగానీ, లోహంతోగానీ చేయించుకోవచ్చు. మందిరాన్ని చేయడానికి ప్లాస్టిక్ లేక ఇతర ఏ కృత్రిమ పదార్థాలను ఉపయోగించకూడదు.

అలాగే మీరు గదిని ఒక పరదా లేదా తెరతో కూడా విభజించవచ్చు. ఈ తెర లేదా పరదాని ప్రతిరోజూ కొన్ని గంటలపాటు తెరిచి ఉంచడం ప్రయోజనకరం, ప్రత్యేకించి యంత్ర సేవ చేస్తున్నప్పుడు. యంత్ర స్థలం నుండి 10 అడుగుల దూరంలోపు భోజనం చేసేటప్పుడు, త్రాగేటప్పుడు లేదా నిద్రిస్తున్నప్పుడు ఆ పరదాని మూసివేయాలి.

యంత్రం స్థలంలో భౌతికపరంగా పరిశుభ్రమైన ఇంకా పవిత్రమైన వాతావరణాన్ని నెలకొల్పడం చాలా ముఖ్యం.

కావాలంటే, మీరు లింగ భైరవి గుడి, సద్గురు సన్నిధి, ధ్యానలింగ యంత్రం లేదా మీవద్ద ఉన్న ఏదైనా దేవతా మూర్తులను ఈ స్థలంలో పెట్టుకోవచ్చు.

మీరు యంత్రాన్ని ఏ దిశ ముఖంగా అయినా పెట్టవచ్చు, అయితే సూర్యకాంతి నేరుగా యంత్రంపై పడకుండా చూసుకోవాలి.





## రోజువారీ ప్రక్రియ లేదా సేవ అంటే ఏమిటి?

యంత్ర ఉత్సవంలో మీరు పాల్గొన్నప్పుడు, సద్గురు ఒక శక్తివంతమైన, పవిత్రమైన ప్రక్రియను మీకు ఉపదేశిస్తారు. మీరు ఊళ్ళో లేనప్పుడు తప్ప, ఈ పదకొండు నిమిషాల ప్రక్రియను మీరు ఇద్దరూ ప్రతిరోజూ విడి విడిగా చేయవలసి ఉంటుంది.

అంతేకాకుండా, ప్రతిరోజూ కనీసం ఇరవై నిమిషాల పాటైనా యంత్రం వద్ద గడపడం మంచిది.

ఈ యంత్ర ప్రక్రియను మీరు రోజులో ఏ సమయంలోనైనా చేయవచ్చు. ఖాళీకడుపుతో ఉండవలసిన అవసరంలేదు. అయితే కడుపును కొద్దిపాటి తేలికగా ఉంచుకోవటం మంచిది.



## పౌర్ణమి నైవేద్యాలు ఏమిటి?

ప్రతి పౌర్ణమినాడూ, మీ రోజువారీ 11 నిమిషాల ప్రక్రియ తరవాత, దేవికి ఒక కొబ్బరికాయ లేక నిమ్మపండును నివేదన చేయాలి.

కావాలనుకుంటే, అమావాస్య రోజు కూడా మీరు ఇవి అర్పించవచ్చు. ఇది ముఖ్యంగా భయం, నష్టం లేదా శోకంలో బాధపడుతున్నవారికి ఎంతో శ్రేయస్కరంగా ఉంటుంది.

అదనంగా, మీరు నెలలో ఏ రోజైనా దేవికి ఇది లేదా మీరు కోరుకునే ఇతర సమర్పణను చేయవచ్చు. మనం సాంప్రదాయకంగా అర్పించుకునే పదార్థాలు - మిఠాయిలు, పూలు, దీపాలు (నేతి దీపం), తమలపాకులు, వక్కలు, బియ్యము, నువ్వులు లాంటివి ఏవైనా అర్పించుకోవచ్చు.



## నాకు నెలసరి వచ్చినప్పుడు నేను రోజువారీ ప్రక్రియ చేయవచ్చా?

చేయవచ్చు, అటువంటి ఆంక్షలు ఏమీ లేవు.

## యంత్రమున్న గదిలో నేను నా ఇతర యోగ సాధనలు చేయవచ్చా?

అవును. శక్తివంతమైన దేవి స్థలంలో సాధన చేయడం మీకూ, ఇంకా ఇతరులకూ కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

## మేము ప్రతిరోజూ యంత్ర సేవ చేయాలా?

అవును, ప్రతిరోజూ మీరు ఈ సేవ చేయాలి. ఒక వ్యక్తి దూరంగా ఉంటే, మరొక వ్యక్తి రోజువారీ ప్రక్రియను కొనసాగించాలి.

రోజువారీ అరచేతి ప్రక్రియను యంత్ర ఉత్సవంలో పాల్గొన్న ఇద్దరు మాత్రమే చేయాలి. మీరు లేనప్పుడు ఇతరులు ప్రతిరోజూ దీపం వెలిగించి దేవికి నైవేద్యాలు సమర్పించవచ్చు. అయితే, యంత్రాన్ని రోజువారీ ప్రక్రియ చేస్తున్న వారు తప్ప మరెవరూ తాకకుండా ఉండటం ముఖ్యం.



## ఇల్లు, ఆఫీసు స్థలం మారినప్పుడు యంత్రా స్థలాన్ని మళ్ళీ ఎలా సృష్టించాలి?

మీ యంత్రా స్థలాన్ని ఖచ్చితంగా అవసరమైనప్పుడు మాత్రమే తరలించండి. మీ కొత్త ఇల్లు లేదా కార్యాలయంలో స్థలాన్ని సృష్టించే ముందు, దయచేసి స్థానాన్ని ఖరారు చేసుకోండి. మరే ఇతర కారణాల వల్ల స్థలాన్ని మార్చవద్దు.

## మేము చనిపోయిన తర్వాత ఏమి జరుగుతుంది?

యంత్రాన్ని ఈ తరంవారు తరవాతి తరం వారికి అందచేయవచ్చు. స్వీకరించిన దంపతులు లేక వ్యక్తి కాలం చేసిన తరువాత మాత్రమే ఇది తదుపరి తరం వారికి అందగలదు. యంత్ర సేవను అందించడానికి మీ పిల్లలు లేదా తోబుట్టువులలో ఒకరిని ఎంచుకోవాలి. మీరు కాలం చేసిన తర్వాత, మీ కుమారుడు లేదా కుమార్తె లేదా తోబుట్టువు తదుపరి సూచనల కోసం యంత్ర ఉత్సవం బృందాన్ని సంప్రదించవలసి ఉంటుంది. వారు ఈ సూచనలను అందుకునే వరకూ, వారు ఈ ప్రక్రియ చేయకూడదు లేదా యంత్రంలోని రాగి భాగాన్ని తాకకూడదు. అలాగే వారు మీ తరపున కాలభైరవ కర్మను నిర్వహిం చేఏర్పాటు చేయాలి. మీకు పిల్లలు లేదా తోబుట్టువులు లేకుంటే, లేదా మీ పిల్లలు లేదా తోబుట్టువులు యంత్ర సేవను వారు స్వీకరించాలి అనుకోకపోతే, దయచేసి యంత్ర ఉత్సవం బృందాన్ని సంప్రదించండి:

+91 8448447708 | yantra.ceremony@lingabhairavi.org



భక్తితో ఆమెను ఆశ్రయించండి

ఆమె ఒక కరుణా సముద్రం

నిరాశలో ఆమెను ఆశ్రయించండి

ఆమె ఒక స్థిరమైన సహవాసం

నిజమైన అభిరుచితో ఆమెను ఆశ్రయించండి

మీరు పట్టలేనంత ప్రేమని పొందుతారు

అయోమయ స్థితిలో ఆమెను ఆశ్రయించండి

ఆమె మీకు సఫలతను చేకూరుస్తుంది

జై భైరవి దేవి

ప్రేమాశీస్సులతో

Sadhguru

YouTube: LingaBhairavi | Facebook: Linga.Bhairavi | Instagram: linga.bhairavi